# మౌలిక వసతులు బావుంటేనే రాష్ట్ర అభివృద్ధి బాట పడుతుంది

## ❑ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి




**హైదరాబాద్. ఫిబ్రవరి 3, నవభూమి ప్రతినిధి–** బాధ్యతలు స్వీకరించిన ప్రతీ సీఈ తమకు కేటాయించిన విభాగంలో సంపూర్ణంగా అధ్యయనం చేసి సమగ్ర రిపోర్ట్ సిద్ధం చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించారు. ఆర్ బీలో ఐదుగురు సీఈ లకు సబ్జెక్టులు కేటాయిస్తూ జీ.ఓ. విడుదలైన నేపథ్యంలో ఐదుగురు సీఈలతో మంత్రి లోటస్ పాండ్ లోని తన నివాసంలో ఈ రోజు ఉదయం రివ్యూ నిర్వహించారు. ఆర్ బీ శాఖలోని ప్రతీ విభాగం రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని.. మీరంతా కష్టపడి పనిచేసి ప్రజలకు మెరుగైన మౌళిక వసతుల కల్పనలో చురుకైన పాత్ర పోషించాలని ఆయన సీఈ లకు దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకించి హైదరాబాద్ లోని మూడు టిమ్స్, నిమ్స్, వరంగల్ సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని బిల్డింగ్స్ సీఈ రాజేశ్వర్ రెడ్డికి సూచించారు. అలాగే లెఫ్ట్ వింగ్ తీవ్రవాద ప్రభావితప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం వేగం పుంజుకుంటే.. ఆదివాసీ గిరిజనుల జీవితాలు బాగుపడతాయని సీఈ శ్రీమతి టీ జయభారతి కి తెలిపారు. రూరల్ రోడ్స్, ఎస్సీఎస్డీఎఫ్, ఎస్టీఎస్డీఎఫ్ నిధులతో నిర్మించే రోడ్లు గ్రామీణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తాయని.. ఈ రోడ్ల విషయంలో గత పదేండ్లు నిర్లక్ష్యం జరిగిందని. వెంటనే సంబంధిత రోడ్లను గుర్తించడం, వాటి నిర్మాణానికి కావాల్సిన నిధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఈ డి. శ్యామ్ కుమార్ ను మంత్రి ఆదేశించారు. అంతేకాదు, అడ్మిన్ సీఈ గా శ్రీమతి ఎస్. తిరుమల, మెంబర్ ఆఫ్ కమీషనరేట్ ఆఫ్ టెండర్స్ సీఈ జి. చిన్న పుల్లదాసు లు మరింత కష్టపడి పనిచేసి శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆదేశించారు. అంతేకాదు, అటవీ అనుమతులతో పెండింగ్ లో ఉన్న రహదారులపై ప్రత్యేక దృష్టి సారించాలన్న మంత్రి, పనుల్లో వేగం పెంచి ప్రగతి చూపిస్తేనే, మరిన్ని నిధులు సాధించవచ్చని అధికారాలకు తేల్చిచెప్పారు. రహదారులు, భవనాల శాఖకు ప్రజలతో ప్రత్యేక్ష సంబంధం ఉంటుందని రోడ్లు బాగ లేకపోతే ప్రజలు ఇబ్బంది పడతారని, అందుకే మీరంత కష్టపడి పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు ఐదుగురు సీఈలకు ఆర్ బీ శాఖలోని వివిధ విభాగాలకు బాధ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం జీ.ఓ.ఆర్టీ నెంబర్ 40 ని తీసుకువచ్చింది. వారిలో శ్రీమతి ఎస్. తిరుమలలి కి అడ్మినిస్ట్రేషన్, శ్రీమతి టీ జయభారతిలి కి లెఫ్ట్ వింగ్ ఎక్స్ ట్రిమిసమ్ టీ. రాజేశ్వర్ రెడ్డికి రైల్వే సేఫ్టీ వర్క్స్, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ షిప్ ప్రాజెక్ట్స్, ఎక్స్ టెర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్స్ తో పాటు సిఆర్ఐఎఫ్ జి. చిన్న పుల్లదాసురికి మెంబర్ ఆఫ్ కమీషనరేట్ ఆఫ్ టెండర్స్ డి. శ్యామ్ కుమార్లి, కి రూరల్ రోడ్స్, ఎస్సీఎస్డీఎఫ్, ఎస్టీఎస్డీఎఫ్

# రూ.333 కోట్లు.. వంద మంది యువతులే టార్గెట్

## ❑ వెలుగులోకి ప్రభాకర్ నేరాలు






**హైదరాబాద్. ఫిబ్రవరి 3, నవభూమి ప్రతినిధి–** ప్రిజం పబ్ కాల్పుల కేసులో నిందితుడు బత్తుల ప్రభాకర్ నేరాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. రూ.333 కోట్లు సంపాదించి ఆ తర్వాత నేరాలు మానేయాలని ప్రభాకర్ టార్గెట్‌గా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. 100 మంది యువతులతో సన్నిహితంగా ఉండాలని అతడు లక్ష్యంగా పెట్టుకున్నట్లు పోలీసుల విచారణలో బయటపడింది. అలాగే ప్రభాకర్ చెస్ట్ మీద రెండు వైపులా పచ్చ బొట్లు ఉన్నాయి. కేవలం ఎనిమిదవ తరగతి వరకు చదివిన ప్రభాకర్.. చిన్ననాటి నుంచే దొంగతనాలకు పాల్పడ్డాడు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రభాకర్‌పై కేసులు ఉన్నాయి. బిట్టు, రాహుల్ రెడ్డి, సర్వేశ్వర రెడ్డి, రాజు వంటి మారుపేర్లతో హల్‌చల్ చేశాడు ప్రభాకర్.

3 వేల రూపాయల దొంగతనం నుంచి మొదలుపెట్టిన ప్రభాకర్.. ఒకేరోజు 3 లక్షలు, ఆపై 33 లక్షలు చోరీ చేయాలని టార్గెట్‌గా పెట్టుకుని మరీ దొంగతనాలకు పాల్పడ్డాడు. ఛాతి మీద 3 నెంబర్ టాటూ వేయించుకున్నాడు. నార్సింగ్‌లోని గెటెడ్ కమ్యూనిటీలో నివాసం ఉంటున్న ప్రభాకర్.. ఒరిస్సాకు చెందిన యువతితో సహజీవనం చేస్తున్నాడు. స్నేహితుల పేర్లతో సెకండ్ హ్యాండ్ లగ్జరీ కార్లు కొనుగోలు చేయడమే కాకుండా నెలకో కారు మారుస్తూ జల్సాలు చేసినట్లు పోలీసుల విచారణలో బయటపడింది. మరోవైపు పోలీసులపై కాల్పుల కేసులో బత్తుల ప్రభాకర్‌ను పోలీసులు రిమాండ్‌కు తరలించారు. 14 రోజుల పాటు బత్తుల ప్రభాకర్‌కు రిమాండ్ విధించింది కోర్టు.

కాగా.. ప్రిజం పబ్బులో బత్తుల ప్రభాకర్ అనే నేరస్తుడు పోలీసులపై కాల్పులు జరపడం తీవ్ర కలకలం రేపింది. పోలీసులపై కాల్పులు జరిపి పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి రెండు తుపాకులను, 23 బుల్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రభాకర్ జరిపిన కాల్పుల్లో సైబరాబాద్ సీసీఎస్ కానిస్టేబుల్ వెంకట్ రాంరెడి, ఇద్దరు బౌన్సర్లు గాయపడ్డారు. కానిస్టేబుల్ తోడలోకి బులెట్ దూసుకుపోయింది. గాయపడ్డ కానిస్టేబుల్‌ను స్థానిక కాంటినెంటల్ హస్పిటల్‌కు పోలీసులు తరలించారు. ప్రభాకర్‌పై తెలుగు రాష్ట్రాల్లో 80 కేసులు ఉన్నాయని మాదాపూర్ డీసీపీ వినీత్ కుమార్ తెలిపారు. మూడు పోలీస్ కమిషనరేట్ల పరిధిలో 16 కేసులు నమోదయ్యాయని చెప్పారు. 2023 నవంబర్ నుంచి ప్రభాకర్ తప్పించుకుని తిరుగుతున్నాడన్నారు. ప్రిజం పబ్బుకు ప్రభాకర్ తరచూ వస్తున్నట్లు సమాచారం అందడంతో అతడిని పట్టుకునేందుకు వెళ్లిన క్రమంలో పోలీసులపై కాల్పులు జరిపినట్లు మాదాపూర్ డీసీపీ వెల్లడించారు.




నవభూమి
హైదరాబాద్
04 ఫిబ్రవరి,2025 మంగళవారం | పేజీలు:10
www.epaper.navabhoomi.in


# అందినకాడికి దండుకుంటున్నాడు..!

- ❑ దమ్మాయిగూడ మున్సిపల్‌లో మాజీ బడా రాజకీయ నాయకులతో కుమ్మక్కైన ఉన్నతాధికారి
- ❑ హరీదాస్పల్లిలోని అక్రమ నిర్మాణంపై అందిన కాడికి దండుకున్న ఉన్నతాధికారి?
- ❑ అహ్మద్ గూడ నుంచి డంపింగ్ యార్డ్‌కు వెళ్ళే హరీదాస్‌పల్లి మెయిన్ రోడ్డులో అక్రమంగా భారీ కమర్షియల్ షెడ్‌లతో అక్రమ నిర్మాణాలు.. ?










**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఫిబ్రవరి4, (నవభూమి న్యూస్):** దోచుకున్న వాడికి దోచుకున్నంత మహదేవా... అన్నట్టుగా మారింది దమ్మాయిగూడ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు.. అహ్మద్ గూడ నుంచి డంపింగ్ యార్డ్ కు వేళ్ళే హరీదాస్ పల్లి మెయిన్ రోడ్డులో అక్రమంగా భారీ కమర్షియల్ షెడ్ లతో రాత్రికి రాత్రి అక్రమ నిర్మాణాలు పూర్తి.. ఎలాంటి అనుమతులు లేకుండా చేస్తున్న అక్రమ నిర్మాణాలకు దమ్మాయిగూడ మున్సిపల్ ఉన్నతాధికారి స్థానిక మాజీ రాజకీయ నాయకులతో కుమ్మక్కై అంతేనా కాడికి దండుకోవడమే విధి నిర్వహణగా భావిస్తూ.. నామమాత్రపు నోటీసులతో సరిచేస్తూ చేతులు దులుపుకుంటున్న ఉన్నతాధికారి వైనం. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న లాంటి చర్యలు తీసుకోకపోవడం టౌన్ ప్లానింగ్ అధికారులు విధులకు ఉదాహరణగా నిలిచింది. దమ్మాయిగూడ మున్సిపల్‌లో టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణదారులకు అడ్డంగా నిలుస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న తీరు చూస్తుంటే ఔరా అనిపిస్తుంది. ఇందుకు నిదర్శనమే దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని అక్రమ కమర్షియల్ భారీ షెడ్ నిర్మాణమే ఒక ఉదాహరణ. ఈ అక్రమ నిర్మాణానికి స్థానిక ఉన్నతాధికారి, టౌన్ ప్లానింగ్ అధికారులు దాసోహం అయ్యారన్న విమర్శలు వస్తున్నాయి. ఇది ఇలా ఉండగా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో ఇల్లు కట్టాలి అంటే టీఎస్ బి పాస్ అవసరమే లేదా...? ఉన్నది కానీ.. స్థానికంగా ఉన్న అధికారులని మేనేజ్ చేసుకుంటే సరిపోతుందని స్థానిక బిల్డర్లు అంటున్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ విచారణ చేస్తే సుమారు70 శాతం నిర్మాణాలకు అనుమతులు ఉండవు. కానీ స్థానిక మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు తమ ఇష్టానుసారంగా అక్రమమాలకు పాల్పడుతూ ప్రభుత్వ చట్టాలను సైతం తుంగలో తొక్కేసి అందినకాడికి దండుకుంటూ.. ధనర్జనే ధ్యేయంగా తమ విధులను నిర్వహిస్తున్న ఉన్నతాధికారి, టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరే నిదర్శనం.

ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి తమ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై తక్షణమే విచారణ చేపట్టి అక్రమదారులకు బుద్ధి వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

# నవభూమి దినపత్రిక క్యాలెండర్-2025 ఆవిష్కరించిన మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి


2

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని కుటుంబసభ్యులతో కలిసి ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, నవభూమి ప్రతినిధి-** జనగాం జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని కుటుంబసభ్యులతో కలిసి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా, సామాజిక సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. వారు రచించిన రాజ్యాంగం ప్రజలందరికీ సమాన హక్కులను అందించిందని తెలిపారు

## డిప్యూటీ సిఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తో బీసీ కమిషన్ సమావేశం



**హైదరాబాద్, ఫిబ్రవరి 3, నవభూమి ప్రతినిధి-** ఉమ్మడి జిల్లాల పర్యటనలో పలు కులాల పేరు మార్పు అభ్యంతరాలు తదితర అంశాలపై చర్చ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ , బీసీ కమిషన్ సభ్యులు మహాత్మా జ్యోతిభాపూలే ప్రజా భవన్ లో డిప్యూటీ సిఎం, ఆర్థిక శాఖ మాత్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క తో భేటీ అయ్యారు. ఇప్పటికే బీసీ కమిషన్ 10 ఉమ్మడి జిల్లాల పర్యటన తరువాత వచ్చిన విజ్ఞప్తుల మేరకు కొన్ని కులాల పేర్లు మార్పు ఏమైనా అభ్యంతరాలుంటే స్వీకరించిన తరువాత వచ్చిన అన్ని అంశాలను బిసి కమీషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి బాల లక్ష్మీ రంగు డిప్యూటీ సిఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారితో చర్చించడం జరిగింది. వివిధ విజ్ఞప్తులను వాటి పర్యవసానాలను మంత్రి గారితో కూలంకషంగా చర్చించడం జరిగింది. బి సి కమిషన్ కు మరిన్ని అధికారాలు కల్పిస్తూ చట్ట సవరణ చేయాల్సిన విషయమై సవివరంగా చర్చించారు

## అల్వాల్ సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలి

### అల్వాల్ ప్రజావాణిలో బిజెపి నాయకుల విజ్ఞప్తి



**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి , ఫిబ్రవరి 3 :** అల్వాల్ సర్కిల్ బిజెపి నాయకులు వార్డులలో నెలకొన్న సమస్యలపై ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి మౌలిక వసతులు కల్పించాలని ,అంతర్గత రోడ్లు బాగు చేయాలని విద్యుత్ సౌకర్యం మెరుగుపరచాలని వినతి పత్రంలో పొందుపరిచారు ముఖ్యంగా 135 డివిజన్ వెంకటాపురంలో ఇందిరా గాంధీ విగ్రహం నుండి ఇందిరానగర్ వరకు గల రోడ్డు వాహనదారులకు ఇబ్బందికరంగా ఉన్నదని రోడ్డు వేయాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సుజాత శ్యామల ,రవికిరణ్ అంతోని, మల్లికార్జున గౌడ్ లక్ష్మణ్, అజిత్ సాయి శ్రీనాథ్, జయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ

**రాయపర్తి ఫిబ్రవరి 3 (నవభూమి):** రాయపర్తి మండలంశివరామాపురంలి గ్రామంలో.డీలర్ చెడుపాక దయాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్‌లి ను.. ఎస్ ఆర్ ఆర్ ఛైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబి పరుపటి శ్రీనివాస్ రెడ్డి సహాయంతో. పంపిణి చేసిన రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ అధికార ప్రతినిధి లితాళ్లపెల్లి రామ్ నర్సయ్య, యాకయ్య, మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నవభూమి దినపత్రిక క్యాలెండర్-2025

# ఆవిష్కరించిన మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

- నిజాన్ని నిర్భయంగా ప్రజల సమస్యలపై పరిష్కారంగా దిశగా పత్రికలు ముందడుగు వేయాలి



**కీసర, ఫిబ్రవరి 4,(నవభూమి న్యూస్):** ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచేది నాలుగో స్తంభం జర్నలిస్టులు. సమస్యల పరిష్కారంగా దిశగా పత్రికలు ముందడుగు వేయాలి కోరారు.. కీసర మండల పరిధిలోని నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి సమక్షంలో సోమవారం నవభూమి దినపత్రిక-2025 క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం నాగారం మున్సిపల్ బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు, నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్, నాగారం కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత సామాజిక మాధ్యమాలలో వచ్చే వార్తలను ప్రామాణికంగా కాకుండా సమాజంలో జరుగుతున్న సమస్యలపై ప్రజలకు వెన్నంటి ఉంటూ, ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకవస్తూ ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ ప్రజల సమస్యలను వెలికితీస్తున్న నవభూమి దినపత్రికకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు. నవభూమి దినపత్రిక రాబోయే కాలంలో ప్రజల సమస్యలపై నిక్కార్సైన వార్తలను ప్రచురిస్తూ ఇటు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండాలని కోరుకుంటూ అలాగే నవభూమి దినపత్రిక ఉన్నత శిఖరాలకు ఎదగాలనీ మనస్ఫూర్తిగా కోరారు. అలాగే నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజేపి కార్యకర్తలు, నాయకులు, జర్నలిస్టులు రియాజ్,రాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రస్తుత యుగంలో మల్టీ-డిసిప్లినరీ రీసెర్చ్ అవసరం ఉంది

- జేఎన్టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి
- జేఎన్‌టియుహెచ్‌లో మెథడాలజీస్ అనే అంశంపై ఒక్కవారం ఆడిట్ కోర్సు ప్రారంభం
- ఇన్నోవేటివ్ ఉత్పత్తులు రాబట్టడానికి ఇలాంటి పరిశోధనలు ఎంతో అవసరం
- 8వ తేదీ వరకు కొనసాగనున్న వర్క్ షాప్



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 03, (నవభూమి ప్రతినిధి) :** ప్రస్తుత యుగంలో మల్టీ-డిసిప్లినరీ రీసెర్చ్ అవసరం ఉందని జేఎన్టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి అన్నారు. జేఎన్టీయూ హెచ్ లో రిసెర్చ్ మెథడాలజీస్ అనే అంశంపై ఒక్క వారం ఆడిట్ కోర్సు ప్రారంభోత్సవం యూజీసీ హెచ్ఆర్డీసీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఎన్టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ సమాజ ప్రయోజనానికి తోడ్పడే పరిశోధనలు చేయాలన్నారు. ఇన్నోవేటివ్ ఉత్పత్తులు రాబట్టడానికి ఇలాంటి పరిశోధనలు ఎంతో అవసరమని చెప్పారు. ఏవియేషన్ వంటి రంగాల్లో పెరుగుతున్న అవకాశాలను వినియోగించు కోవాలని సూచించారు. ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పరిశోధన చేస్తున్న విద్యార్థులు సమయ నియంత్రణ, నిశ్చయంతో ముందుకు సాగాలని సూచించారు. తన పరిశోధన



అనుభవాలను కూడా ఈ సందర్భంగా పంచుకున్నారు. ప్రొఫెసర్ తులసీరాం దాస్ మాట్లాడుతూ మంచి పరిశోధకుడు కావడానికి అవసరమైన గుణాలను అలవరచుకోవాలని, అలాగే కొత్త టెక్నాలజీలను స్వీకరించేందుకు జీవితాంతం నేర్చుకుంటూనే ఉండాలన్నది చాలా ముఖ్యమని అన్నారు.ఈ ఒక వారపు వర్క్ షాప్ 2025 ఫిబ్రవరి 8వ తేదీ వరకు కొనసాగనుందని, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నడిచే సంస్థల పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు, ప్రముఖ యూనివర్సిటీ ప్రొఫెసర్లు, జేఎన్టీయూహెచ్ అధ్యాపకులు పాఠాలు బోధించి, అవసరమైన మార్గదర్శకత్వం అందించనున్నారు. ఈ కార్యక్రమాన్ని జేఎన్టీయూహెచ్ ఆర్ అండ్ డీ సెల్ విజయవంతంగా నిర్వహించారు

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తదితర ప్రముఖులతో కలిసి కాబోయే వధూవరులకు ఆశీస్సులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, నవభూమి ప్రతినిధి-** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు,మాజీ మంత్రి వీ. శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిలతో కలిసి కాబోయే వధూవరులు ప్రీతిరెడ్డి-భరత్ చంద్రారెడ్డిలకు తమ ఆశీస్సులు అందజేశారు.దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి కూతురు ప్రీతిరెడ్డి నిశ్చితార్థ వేడుక సోమవారం రాత్రి శంషాబాద్ ఫోర్ట్ గ్రాండ్ ఫంక్షన్ హాలులో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, మాజీ మంత్రి వీ.శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిలతో కలిసి హాజరై అక్షింతలు వేసి కాబోయే వధూవరులను ఆశీర్వదించారు.

## వికారాబాద్ గ్రంథాలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు సీఎం దృష్టికి తీసుకెళ్తా: పరిగి ఎమ్మెల్యే

**వికారాబాద్ ఫిబ్రవరి 2 నవభూమి జిల్లా ప్రతినిధి-** వికారాబాద్ జిల్లా గ్రంథాలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పలికే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి వివరిస్తారని స్థానిక లైబ్రరీ నెలకొన్న సమస్యలన్నీ పరిష్కారానికి కృషి చేస్తానని డిసిసి జిల్లా అధ్యక్షుడు పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రం గ్రంథాలయంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత జిల్లా అయినందున వికారాబాద్ జిల్లా ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తారని ఆశిస్తున్నట్లు ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలోని గ్రంథాలయాలను తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని వారి ఆటలు తిప్పి కొట్టాలని పార్టీ శ్రేణులను ఆయన సూచించారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించండి




**హైదరాబాద్, ఫిబ్రవరి 3, నవభూమి ప్రతినిధి–** ఒక్కరి ఇద్దరు పిల్లలు కాకుండా ముగ్గురు పిల్లలు ఉన్నా కూడా స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలనిరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్రగిరిజన కార్పొరేషన్ మాజీ చైర్మన్ మోహన్ గాంధీ నాయక్ విజ్ఞప్తి చేశారు సోమవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 1995లో అప్పటి ముఖ్యమంత్రి ఒకరిద్దరు పిల్లలు ఉంటే మేలని రాష్ట్ర బాగున్ను ఆలోచించి ఈ జీవోను ప్రవేశపెట్టారని ఈ జీవో విడుదల 30 సంవత్సరాలు కావస్తున్న నీటికి ముగ్గురు పిల్లలు ఉంటే స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కోల్పోతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచించి ముగ్గురు పిల్లలున్న నలుగురు పిల్లలు ఉన్నా స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలని ఆయన కోరారు అనేక దఫాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి మంత్రులకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి చాలామంది పిల్లల మూలంగా స్థానిక సంస్థ ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉంటే పోటీ చేసే అవకాశం కోల్పోతున్నారని నలుగురు పిల్లలు కూడా స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలని ఈ విషయంలో ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు ఈ సమావేశంలో మూడవత్ రిక్యా నాయక్, ఏడెల్లిభూపాల్, మచ్చ చంద్రయ్య , జగన్ భాటియా తదితరులు పాల్గొని ప్రసంగించారు

# కాళేశ్వరం ఒక అద్భుతమైన ప్రాజెక్టు అని కెసిఆర్ అవాస్తవాలను నమ్మించారు: ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం విమర్శ

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, నవభూమి ప్రతినిధి–** కాళేశ్వరం ఒక అద్భుతమైన ప్రాజెక్టు అని కెసిఆర్ అవాస్తవాలను సౌదంగా నిర్మించారని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం విమర్శించారు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బ్యారేజ్ కట్టవలసిన దాన్ని డ్యామ్ గా మార్చారని దానికి సరైన డిజైన్లు పరిశోధన లేకుండానే నిర్మించారన్నారు రాసిన కాళేశ్వరం పియాస్కో ఎయిర్టెల్ ఆఫ్ గ్రీన్ నెగ్లె జెన్స్ పుస్తకాన్ని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు కోదండ రా%శీ% మాట్లాడుతూ ఈ పుస్తకం కాళేశ్వరాన్ని గొప్పగా చూపుతూ నిర్మించిన ఒక సౌధ్యాన్ని కూలగొట్టి వాస్తవాన్ని మన కళ్ళ ముందు ఉంచుతుందన్నారు ప్రెస్ అకాడమీ చైర్మన్ కాళేశ్వరం తో మన మన ఎంతో మంచి ఆశిస్తే ప్రజలపై పెనుబారం పడుతుందన్నారు ప్రొఫెసర్ జయదీర్ తిరుమలరావు పుస్తక పరిచయం చేయగా సమావేశం పుస్తక రచయిత అవధాని, రమణ ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణనను కులాల నిష్పత్తి ప్రకారం తిరిగి చేపట్టాలి: జాజుల శ్రీనివాసు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, నవభూమి ప్రతినిధి–** రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణనను కులాల నిష్పత్తి ప్రకారం బీసీ కులగనన ను సరిగా చేపట్టలేదని, తిరిగి కులగలను తిరిగి చేపట్టాలని జాతీయ బీసీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓబిసి కులాల జాబితాను వెంటనే వర్గీకరించి అమౌల్లోకి తేవాలని డిమాండ్ చేశారు నాన్ క్లిమిలేయర్ ఆదాయ పరిమితిని ఎన్ని లక్షల నుండి 10 లక్షలు పెంచాలని డిమాండ్ ను పూర్తిగా ఎత్తివేయాలని ఆయన కోరారు కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు లెక్కలతో ఓసి లకు న్యాయం జరిగే విధంగా కుల సమీకరణ చేపట్టారని బీసీలకు అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు సీనియర్ ఐఏఎస్ రిటైర్డ్అధికారి టి చిరంజీవులు మాట్లాడుతూ బీసీల లెక్క ప్రకారం కుల వర్గీకరణ సరిగా జరగలేదని విమర్శించారు బీసీ కులంలో ఓబీసీలకు తీరని అన్యాయం జరిగిందని తిరిగి కులగన చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు బీసీ కులగనలో ఓబీసీలకు అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు అంగీకరించడం లేదని ఈ కూలగనను తాము అంగీకరించడం లేదని ఆయన తెలిపారు ఈ సమావేశంలో బీసీ సంఘం నేతలు పలువురు పాల్గొని ప్రసంగించారు

# బిజెపి నాయకులు మాటిస్తే నెరవేర్చితీరుతాం

■ బోర్డు నామినేటెడ్ మెంబర్ జన్యావుల రామకృష్ణ







**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 3 :** బిజెపి నాయకులు మాటమీద నిలబడతారని, మేం మాటిస్తే తప్పకుండా నెరవేర్చి తీరుతామని కంటోన్మెంట్ బోర్డు మెంబర్ జన్యావుల రామకృష్ణ అన్నారు. సోమవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ లోని వార్డ్ 2 ఇందిరమ్మ నగర్, పోచమ్మ ఆలయం వెనక బస్తీలో సోమవారం పర్యటించిన రామకృష్ణ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అలాగే పోచమ్మ ఆలయం వెనక గల్లీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికుల బాదను పలు మీడియా మాధ్యమాలలో చూసి చలించిపోయి గత వారం క్రితం ఇక్కడ పర్యటించి స్థానికులను కలిసి సమస్య పరిష్కారం చేస్తానని మాటిచ్చామని అన్నారు. ఇచ్చిన మాట మీద నేడు పనులు ప్రారంభించామని, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ నిధులు, బోర్డు నిధులతో పనులు చేపడుతున్నామని తెలిపారు.

మరియు స్థానిక బిజెపి నాయకుల పోరాటం, వారి కృషి ఫలితంగా నేడు సమస్య తీరనుందని, ప్రజలు బిజెపి నాయకులు చేస్తున్న పనులు గుర్తించి బిజెపి కి అండగా నిలవాలని, ఏ ఎన్నిక వచ్చినా బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

**డ్రైనేజీ నిర్మాణం పట్ల స్థానికుల హర్షం**

గత కొన్ని ఏండ్లుగా డ్రెయినేజీ లేక, మురికినీటి లో దుర్వాసనతో అనేక ఇబ్బందులు పడ్డామని, మా ఇబ్బందిని గుర్తించిన బిజెపి నాయకులు, బోర్డ్ మెంబర్ రామకృష్ణ మరియు బోర్డు సీఈఓ లు సమస్యను పరిష్కరించేందుకు ముందుకు వచ్చి నేడు పనులు ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. అలాగే బిజెపి నాయకులకు, బోర్డు మెంబర్ రామకృష్ణ కు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డ్ నెంబర్ 2 బిజెపి అధ్యక్షులు శ్రవణ్ కుమార్, సీనియర్ నాయకులు మధారపు అశోక్, నాయకులు రేఖ, శ్యామ్, జై యాదవ్, ప్రశాంత్, జహంగీర్ మరియు స్థానిక బస్తీ వాసులు స్వామి, సాయి, దుర్గ ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తూంకుంట శ్రీ విజ్ఞాన భారతి హైస్కూల్‌లో

# ఉచిత కంటి పరీక్ష శిబిరం

■ వసంత పంచమి అక్షరాభ్యాసం

■ ప్రారంభించిన మేడ్చల్ జిల్లా గ్రంథాలయం చైర్మన్ బొంగునూరు శ్రీనివాస్ రెడ్డి





**శామీర్‌పేట, ఫిబ్రవరి 03 (నవభూమి ప్రతినిధి) :** తూంకుంట శ్రీ విజ్ఞాన భారతి హై స్కూల్ లో ఉచిత కంటి పరీక్ష శిబిరం, వసంత పంచమి అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని మేడ్చల్ జిల్లా గ్రంథాలయం చైర్మన్ బొంగునూరు శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ విజ్ఞాన భారతి హై స్కూల్లో మౌలాలి ప్రాంత ఎం ఎస్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత ఐ చెకప్ క్యాంపును, అదేవిధంగా విజ్ఞాన భారతి పాఠశాలలో నిర్వహించినటువంటి వసంత పంచమి అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆయన శ్రీనిధి పాల్గొని విద్యార్థులచే అక్షరాభ్యాసము చేయించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ చింతల రామచందర్, ప్రైవేట్ స్కూల్ రాష్ట్ర అసోసియేటెడ్ ప్రెసిడెంట్ రామేశ్వర్ రెడ్డి, ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోనె హనుమంత రెడ్డి, విజ్ఞాన్ గ్రూప్ స్కూల్స్ కరస్పాండెంట్ బి. జంగారెడ్డి, ప్రిన్సిపల్ గోనె సంగీత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, కాలనీవాసులు, ఐ హాస్పిటల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి

**వికారాబాద్ ఫిబ్రవరి 3 నవభూమి జిల్లా ప్రతినిధి–** గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ జయంతి సెలువు దినంగా ప్రకటించి అధికారికంగా గెజిట్ విడుదల చేయాలని బంజారా సేవా సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు బంజారా ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు పురస్కరించుకొని బంజారాల అందరు ఆఫీసల్ గా జయంతి వేడుకలు అందరూ కలిసి జరుపుకోవాలని అనుకుంటున్నాము కాబట్టి తెలంగాణ గవర్నమెంట్ సెలవు ప్రకటించాలని కోరుకుంటు తెలంగాణ గోవర్నమెంట్ ని డిమాండ్ చేస్తున్నాము కాబట్టి ఆ రోజున ఫిబ్రవరి 15 సెలవు ప్రకటించాలని కోరుకుంటున్నాము లచ్చనాయక్ తండా గ్రామ పంచాయితీ మాజీ ఉపసర్పంచ్ చావుహన్ రాజు గ్రామపంచాయతీ యూత్ ప్రసిడెంట్ యం వెంకటేష్ సెక్రటరీ యం జగదీష్ రాథోడ్ మరియు రాజు రాథోడ్ కోరుకుంటున్నాము లేనిపక్షంలో బంజారా సేన నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు

# మచ్చ బొల్లారంలో కృష్ణవేణి సంతాప సభ



**అల్వాల్, నవభూమి ప్రతినిధి , ఫిబ్రవరి 3:** మల్కాజిగిరి తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన తెలంగాణ ఉద్యమకారురాలు స్వర్గీయ డోలి కృష్ణవేణి సంతాప సభ ను సోమవారం బొల్లారం ఉద్యమకారుల ఫోరమ్ ఆఫీస్ లో పుట్నాల కృష్ణ అధ్యక్షతన సంతాప సభ నిర్వహించడం జరిగినది.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కృష్ణ వేణి తెలంగాణ ఉద్యమం నికి చేసిన సేవలు గుర్తు చేసినారు ఒక్క మహిళా గా ఆల్వాల్ లో జరిగినది ప్రతి ప్రోగ్రామ్ ని విజయవంతం చేసినారు.. కావున ప్రభుత్వం ఉద్యమకారులని ఆదుకోవాలని వారికీ పెన్షన్, ఐడి కార్డులు, ఉద్యమకారుల కార్పొరేషన్ ఎరుపాటు చేయాలనీ కోరినారు.. అదే విదంగా కుటుంబానికి సాకారచిన స్థానిక %మీూా% మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి గారికి ఉద్యమకారులు ధన్యవాదములు తెలిపారు. ఈకార్యక్రమంలో పుట్నాల కృష్ణ,పట్టోల్ల సురేందర్ రెడ్డి, ఆనంతుల సంతోష్,మంద శోభన్ బాబు,రాపర్తి చంద్రశేఖర్,ముత్యాలు,గోపాల్, డోలి సుధీర్, డోలి సుకుమార్, బాలనర్సింహా, జమ, విలియం, మరియు డోలి కృష్ణ వేణి బంధువులు, వివిధ పార్టీ ల నాయకులు పాల్గొన్నారు

# కళ్యాణ మండపం నిర్మాణానికి భూమి పూజ



**శామీర్‌పేట, ఫిబ్రవరి 03 (నవభూమి ప్రతినిధి) :** ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయంలో కళ్యాణ మండపం నిర్మాణానికి భూమి పూజ చేశారు. సోమవారం మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలోని అతి పురాతనమైన శ్రీ విష్ణు శివాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మండపం నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ పాల్గొన్నారు. అంతకు ముందు స్వామి వార్లను దర్శనం చేసుకున్న ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విష్ణు శివాలయంలో దాతల సహకారంతో కళ్యాణ మండపం నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. వచ్చే మే నెలలో జరిగే స్వామి వారి కళ్యాణం వరకు కల్యాణ మండపం నిర్మాణం పనులు పూర్తి చేసి నిరుపేదలు కల్యాణం చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కళ్యాణ మండపం నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు దోసకాయల వెంకటేష్, పట్ట బాల్ నర్సింహా, సీనియర్ నాయకులు నేమూరి విష్ణు గౌడ్, బొద్దుల ప్రసాద్, రాజిరెడ్డి, బస్వారెడ్డి, జగన్నాథం, జెర్రిపోతుల నర్సింలు, తూమ్ వేణుగోపాల్, వైద్యానాథ్, ఏటావాలి లక్ష్మణ్, తునికి వెంకటేష్, నర్సింలు, గోపిరెడ్డి, నాగేష్, పాండు, నవీన్ చారి, పాల్గొన్నారు

# దుండిగల్,కొంపల్లి మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి: ఆకులు సతీష్

**కుత్బుల్లాపూర్-నవభూమి:** దుండిగల్ , కొంపల్లి మున్సిపల్ కమిషనర్ నిబంధనకు విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిని వారి ఇంటికి వెళ్లి కలిసి అధికార దుర్వినియోగానికి పాల్పడడం పై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన: ఆకులు సతీష్ తదితరులు,

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను వేధిస్తోంది

- వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు
- ఆరు గారెంటీలు అమలు చేయకపోతే ప్రజల తరపున పోరాడుతాం
- ఇందిరమ్మ ఇండ్లు ఎప్పటి వరకు ఇస్తారో స్పష్టత ఇవ్వాలి







**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 03, (నవభూమి ప్రతినిధి) :** రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన అని చెప్పి ప్రజలను వేధించే పాలన చేస్తుందని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. సోమవారం వివేకానంద డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్లు సర్వేలో భాగంగా వార్డ్ ఆఫీసులో ప్రజా పాలనలో అప్లై చేసుకున్న సర్వే లిస్టులో రాని వారికి, కొత్త దరఖాస్తుల స్వీకరణ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గతంలో ప్రజాపాలన 6 గ్యారంటీల దరఖాస్తులు స్వీకరించి అందులో 40% మాత్రమే ఎంట్రీలు చేశారని, ఎంట్రీలు అయిన వాటిలో కూడా కేవలం ఒక్క పథకం మాత్రమే అందుకుంటున్న ప్రజలు ఎంతోమంది ఉన్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఎప్పటి వరకు ఇస్తారు, ఎక్కడ ఇస్తారు అనేది ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్తగా దరఖాస్తులు స్వీకరిస్తున్నప్పటికీ కేవలం ఇందిరమ్మ ఇండ్లకు మాత్రమే స్వీకరించడం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏవైతే ఆరు గ్యారంటీలు అని చెప్తున్నారు. వాటికి కూడా స్వీకరించాలన్నారు. కొత్త రేషన్ కార్డుల నిరంతర ప్రక్రియని దరఖాస్తుల స్వీకరించట్లేదు ఎప్పుడు స్వీకరిస్తారన్నది స్పష్టత ఇవ్వాలన్నారు. ప్రజలను మభ్య పెట్టి వారిని వార్డ్ ఆఫీసుల చుట్టూ తిప్పుతూ ప్రజలను ఇబ్బంది పెడుతూన్నారన్నారు. ఇంకా ఎన్ని రోజులు కాలం గడుపుతారు అని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గారెంటీలు అమలు చేయకపోతే ప్రజల తరఫున అమలు చేసే వరకు పోరాడుతామని హెచ్చరించారు.

# పారిశుద్ధ్యం పనులను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్ నాయక్





**కుత్బుల్లాపూర్ - ఫ్రిబ్రవరి3 : (నవభూమి ప్రతినిధి)** కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్ ఉదయం 5 గంటలకే మున్సిపల్ పరిధిలో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించినారు, దుండిగల్, మల్లంపేట, బౌరంపేట్ వార్డులలో ముఖ్యంగా సిబ్బంది హాజరును బయోమెట్రిక్ ద్వారా తీసుకోవడం పరిశీలించినారు, ముఖ్యంగా ఉదయాన్నే హైవే మెయిన్ రోడ్ల నందు స్లీపింగ్ మిషన్స్ తో రోడ్ కి ఇరువైపులా ఉన్నటువంటి మట్టిని శుభ్రపరచాలని సూచించినారు, రోడ్లకు ఇరువైపులా ఉన్న అన్ని పిచ్చి మొక్కలను, కాళీ ప్రదేశాలను శుభ్రపరచాలని, మురుగునీరు నిల్వ ఉండకుండా శుభ్రపరచాలని, దోమలు వ్యాప్తి చెందకుండా యాంటీ మలేరియా కెమికల్ స్ప్రే చేయాలని, సాయంత్రం వేళలో ఫాగింగ్ చేయాలని సూచించినారు, ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, సానిటరీ ఇన్స్పెక్టర్స్ మరియు జవాన్లు పాల్గొన్నారు

# బాచుపల్లి పియస్ పరిధిలో ఇద్దరు బైక్ దొంగల అరెస్టు

- ఒకరు పరారీ, వారి వద్ద నుండి 4.0 నాలుగు లక్షల విలువ చేసే 6 ఆరు బైకుల స్వాధీనం
- అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన బాచుపల్లి పోలీసులు
- విలేకరుల సమావేశంలో బైకు దొంగలు వివరాలను వెల్లడించిన డిసిసి సురేష్ కుమార్

**కుత్బుల్లాపూర్ - ఫ్రిబవరి3 :(నవభూమి ప్రతినిధి)** సులువుగా డబ్బులు సంపాదించి ,,వారికి ఉన్న అప్పులు తీర్చుకొనేందుకు ఏదైనా దొంగతనం చేయాలని ఫదకం ప్రకారంసెకండ్ హ్యాండ్ ద్వి చక్ర వాహనాలు విక్రయించే ఓలేక్స్ యాప్ ను ఆసరాగా చేసుకుని,టెస్ట్ డ్రైవ్ చేస్తాం అని నమ్మించి బైకులను దొంగిలించే ముగ్గురు సభ్యుల ముఠా ను అరెస్ట్ చేసిన బాచుపల్లి పోలీసులనిందితులైన ఒంగోలు రమేష్ బాబు,చంద్రమోలు గుండప్పలను అరెస్టు చేశారు నిందితుడు పి. నర్సింహ, పరారీలో ఉన్నారు.అందులో 6 బైక్‌లు బాచుపల్లి పి.యస్ పరిధిలో (3) మియాపూర్ పి.యస్ పరిధిలో (1), జగద్గిరిగుట్ట పి.యస్ పరిధిలో (1) మరియు %ఖ్యూనదీ ్రూా% పరిధిలో (1) లను స్వాధీనం చేసుకున్నారు..
వాటి విలువ సుమారు 4.0 నాలుగు లక్షలు వరకు ఉంటుందని అంటూ నిందితులను రిమాండ్ కు తరలించినట్లు మీడియా సమావేశంలో వెల్లడించిన బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్



# సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన ఉయ్‌వర్క్ ఇండియా మేనేజ్‌మెంట్ లిమిటెడ్

**హైదరాబాద్ 03 ఫిబ్రవరి (నవభూమి):** భారతదేశపు దిగ్గజ ప్రీమియం ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్ ఆపరేటర్లలో ఒకటైన ఉయ్‌వర్క్ ఇండియా మేనేజ్‌మెంట్ లిమిటెడ్ తమ ఐపీవోకి సంబంధించి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను (డీఆర్‌హెచ్‌పీ) మార్కెట్ల నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాకి (సెబీ) సమర్పించింది. దీని ప్రకారం ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్‌లో (ఐపీవో) భాగంగా 4,37,53,952 వరకు ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో విక్రయనించనుంది. ఇందులో ప్రమోటర్ సెల్లింగ్ షేర్‌హోల్డరయిన ఎంబసీ బిల్డ్‌కాన్ ఎల్ఎల్‌పీ 3,34,58,659 వరకు షేర్లను, ఇన్వెస్టర్ సెల్లింగ్ షేర్‌హోల్డరయిన 1 ఏరియల్ వే టెనెంట్ లిమిటెడ్ 1,02,95,293 వరకు షేర్లను ఓఎఫ్ఎస్ కింద విక్రయించనున్నాయి. ఈ నిధులేవీ కంపెనీకి దఖలుపడవు. చిన్న, మధ్య, భారీ స్థాయి సంస్థలు, స్టార్టప్‌లు, వ్యక్తులు తదితర విస్తృత శ్రేణి కస్టమర్లకు కంపెనీ సరళతరమైన, అత్యంత నాణ్యమైన వర్క్‌స్పేస్‌లను కంపెనీ అందిస్తోంది. కంపెనీ క్లయింట్లలో దేశ విదేశ దిగ్గజ సంస్థలతో పాటు ఫార్చ్యూన్ 500 కంపెనీలు కూడా ఉన్నాయి. గత మూడు ఆర్థిక సంవత్సరాలుగా మొత్తం ఆదాయంపరంగా అతి పెద్ద ఆపరేటరుగా కార్యకలాపాలు సాగిస్తోంది. ఈ ఇష్యూకి జేఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, ఐసీఐసీఐ సెక్యూరిటీస్ లిమిటెడ్, జెఫ్రీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ లిమిటెడ్, 360 వన్ డబ్ల్యూఏఎం లిమిటెడ్ సంస్థలు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి

# వరాలను సిద్ధించే దైవం వినాయక స్వామి : ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

**కుత్బుల్లాపూర్ -ఫ్రిబవరి 3:(నవభూమి ప్రతినిధి)** గాజుల రామారం డివిజన్ రావి నారాయణరెడ్డి తూర్పు కాలనీలోని వరసిద్ధి వినాయక స్వామి దేవాలయ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... మనం చేపట్టే కార్యంలో విఘ్నాలను తొలగించి వరాలను సిద్ధింప చేసే దైవం వరసిద్ధి వినాయక స్వామి అని, స్వామివారి దయతో ప్రజలకు అష్టైశ్వర్యాలు, సిరి సంపదలు చేకూరాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, మేడ్చల్ మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, జగద్గిరిగుట్ట వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, నాయకులు చెట్ల వెంకటేష్, రావి నారాయణ రెడ్డి ,తూర్పు కాలనీ ప్రెసిడెంట్ నారాయణ, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు







# క్రీడా మైదానాలతో కుత్బుల్లాపూర్‌ను స్పోర్ట్స్ హబ్‌గా మారుస్తాం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్








**కుత్బుల్లాపూర్ -ఫిబ్రవరి3: (నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్లోని సెయింట్ మోసెస్ హై స్కూల్ వేదికగా కుత్బుల్లాపూర్ మండలం స్కూల్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లిటరరీ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ - 2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సీనియర్ వెటరన్ అథ్లెట్ మర్రి లక్ష్మారెడ్డి హాజరై స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించినట్లయితే మానసిక పరిపక్వతతో పాటు శారీరక దృఢత్వం పెంపొందుతుందన్నారు. అనంతరం స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభ సూచికగా బెలూన్లను గాలిలోకి వదలడంతో పాటు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారి జెమిని కుమారి, నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, అసిస్టెంట్ ఎంఈవో రమేష్, స్టేట్ ప్రెసిడెంట్ ఎస్. ఎన్.రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు సిహెచ్.మల్లేశం, వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సయ్యద్ ముంతాజ్ అలీ, గిరి, రాజు, చైర్మన్ శివయ్య, ప్రెసిడెంట్ సీహెచ్.మహేష్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్, కోశాధికారి గోవర్ధన్ రెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బాబూరావుకు ఘన సన్మానం

**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 03, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి డివిజన్ ప్రగతి నగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో ఉపాధ్యక్షునిగా బాబూరావు ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ బాబూరావు ని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం సాయి కుమార్ మాట్లాడుతూ కాలనీ సమస్యలను పరిష్కరించి, కాలనీ సంక్షేమం కోసం పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, అమరేందర్ రెడ్డి, ప్రేమ్, అవినాష్, లోకేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు



# కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరుని కటాక్షాలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్ ఫ్రిబ్రవరి3: (నవభూమి ప్రతినిధి)** జగద్గిరిగుట్ట డివిజన్ కొండపై భక్తులచే పూజలు అందుకుంటున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆల బ్రహ్మోత్సవాల కు కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి దయతో ప్రజలంతా అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలి. అనంతరం గరుడ వాహనంపై నిర్వహించిన స్వామి వారి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు బాబుగౌడ్, శశిధర్, జైహింద్, మెట్ల శీను, బండ మహేందర్, అంజనేయులు యాదవ్, వెంకటేష్, దాసు, సుధాకర్, జయకృష్ణ, మహేష్, విఠల్, పాపిరెడ్డి, అజం పాల్గొన్నారు.

# శ్రీమాత యోగాన్ని అన్నపూర్ణ దేవి ఆశీస్సులు అందరిపై ఉండాలి: ప్రభుత్వ విప్ : పట్నం మహేందర్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ - ఫ్రిబ్రవరి3 :( నవభూమి ప్రతినిధి)** గాజుల రామారం శ్రీమాతయోగాన్న పూర్ణేశ్వరి దేవాలయ 25వ వార్షిక మహోత్సవంలో శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి గారితో కలిసి మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారుకుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం, మహదేవపురంలో శ్రీమాతయోగాన్నపూర్ణేశ్వరి దేవాలయం 25వ వార్షిక మహోత్సవంలో తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గారు వేద పండితుల మధ్య యోగాన్న పూర్ణేశ్వరి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమం లో గుడి ఫౌండర్ జగన్ గురూజీ దేవాలయ ట్రస్ట్ సభ్యులు ,స్థానిక నాయకులు, భక్తజనం అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# ఇన్ డికార్స్ ఇంటీరియర్ స్టోర్‌ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి3 :(నవభూమి ప్రతినిధి)** నిజాం పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి 20 వ డివిజన్ కేశవరెడ్డి స్కూల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఇన్ డికార్స్ ఇంటీరియర్ స్టోర్ ను కేపీ వివేకానంద ముఖ్య అతిథులుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ కార్పొరేటర్లు కాసాని సుధాకర్ ముదిరాజ్, ఆగం రాజు ముదిరాజ్, పెద్దిరెడ్డి సుజాత, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, చంద్రగిరి జ్యోతి సతీష్, నాయకులు సంభాశివా రెడ్డి, జలగం చంద్రయ్య, దూసకంటి వెంకటేష్, రామ్ మోహన్, యువ నాయకులు ఆనందరెడ్డి, ఎన్ఎంసి యువజన విభాగం అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# అమ్మదయ దయతో మంచి జరుగుతుంది: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్





**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి3:(నవభూమి ప్రతినిధి)** మునిసిపల్ కోర్పొరేషన్ 7డివిజన్ 191 ఎన్టీఆర్ నగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయం 3వ వార్షికోత్సవ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ హాత్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్యఅతిధులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఎంతో శక్తివంతమైన ముత్యాలమ్మ తల్లి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని, అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సుజాత, నాయకులు సాంబాశివా రెడ్డి, జలగం చంద్రయ్య శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ ముదిరాజ్, కమిటీ సభ్యులు రామ్ బ్రమ చారీ, కొండా బాబు, రాజు, ఆనంద్, బాలాజీ, నాగేశ్వర్ రావు, 191 ఎన్టీఆర్ నగర్ ప్రెసిడెంట్ రాజేష్,191 ఎన్టీఆర్ నగర్ మహిళా అధ్యక్షురాలు శోభరాణి, సంక్షేమ సంఘం మరియు దేవాలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా విశ్వకర్మ, మనుమయ సంఘం 40వ వార్షికోత్సవ క్యాలెండర్ ఆవిష్కరణ




**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి–** కె. కె గార్డెన్ నందు విశ్వకర్మ, మనుమయ సంఘం వార్షికోత్సవ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా వచ్చిన రిటైర్డ్ ఐ. పి. ఎస్, బి ఆర్. ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్. ఎస్ ప్రవీణ్ కుమార్ జాతీయ బి. సి కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి పాల్గొని వారు మాట్లాడుతూ విశ్వకర్మ జాతి నుండి ఎందరో మహానుభావులు బహుజన వాదం కోసం తాడిత పీడిత ప్రజల శ్రేయస్సు కొరకు వారి జీవితాలను సైతం తృణప్రాయంగా వదిలి నింగికి ఎగసిన తారలు ఎందరో అందులో బహుజన వాది మారోజు వీరన్న, తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతం కర్త ప్రొఫెసర్ జయశంకర్, కాసోజు శ్రీకాంత చారి ఇలా ఎందరో ఉన్నారు అంతే కాక తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో విశ్వకర్మ జాతి త్యాగం మరువలేనిది అని రాష్ట్రం ఏర్పడి నేటికీ దశబ్ద కాలం అవుతున్న విశ్వకర్మ ల బతుకు విధానం మారలేదు రెక్క ఆడితే కానీ డొక్క ఆడని పరిస్థితి కనీసం ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే ఈ ప్రభుత్వం ఆదుకోలేని దుస్థితిలో ఉన్నాం విశ్వకర్మలను ఓటు వేసే యంత్రాలుగా చూస్తూ మనల్ని బానిసలను చేసుకునే దారుణమైన దుస్థితిలో ఉన్నాం విశ్వకర్మలకి ఆర్థిక అభ్యున్నతి మాత్రమే కాదు రాజకీయ వాటా అవసరం ఎంతైనా ఉంది అని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో విశ్వకర్మ, మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుంకోజు కృష్ణమ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర చారి, గందాల చారి, ఎర్రవెల్లి బాలాచారి, ఎర్రవెల్లి శ్రీనివాస చారి, కుందారం గణేష్ చారి,శంకర చారి, రమేష్ చారి, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు

## గణేష్ నగర్ అమృతాలయ దశమ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రిక, గోడపత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి3: (నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద గణేష్ నగర్ అమృతాలయం దశమ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రిక, గోడపత్రికలను ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చేతులమీదుగా ఆవిష్కరింప చేశారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొద్దు వెంకటేశ్వరరావు ,ఆలయ కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, లింగం, భాస్కర్ గౌడ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు ప్రజా ప్రశ్నించే గొంతుక

## ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడిగా పసుమర్తి లక్ష్మణరావు శుభాకాంక్షలు తెలిపిన క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్

**ఇల్లెందు ఫిబ్రవరి 3 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు ప్రజా ప్రశ్నించే గొంతుక ప్రెస్ క్లబ్ గౌరవ గౌరవ అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్, నవభూమి దినపత్రిక ప్రతినిధి పసుమర్తి లక్ష్మణరావు ఎన్నికైనట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ తెలిపారు. ఇల్లందు పట్టణంలో సుదీర్ఘకాలంగా జర్నలిస్టుగా కొనసాగుతూ తోటి జర్నలిస్టులు కష్టకాలంలో ఉన్న సమయంలో ఆదుకున్న లక్ష్మణరావు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు ప్రెస్ క్లబ్ కే గర్వకారణం అని క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.

# శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్– ఫిబ్రవరి3 :(నవభూమి ప్రతినిధి)** ల ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 125 – గాజులరామారం డివిజన్ మెట్కానిగూడ రాజీవ్ గాంధీ నగర్ లోని శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కిఅందజేసిఆహ్వానపత్రికనుఅందజేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. గాజుల రామారం ప్రజల ఇలవేల్పుగా పూజలు అందుకుంటున్న శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ఆలయ కమిటీ సభ్యులకు నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు పొందు యాదవ్, మల్లేష్ యాదవ్, సత్యనారాయణ యాదవ్, గోపాల్ యాదవ్, నాగేష్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, ఎస్. గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# లలిత టెక్స్ టైల్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్– ఫ్రిబ్రవరి3:(నవభూమి ప్రతినిధి )** జగద్గిరిగుట్ట డివిజన్ పైప్ లైన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన లలితా టెక్స్ టైల్స్ ను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, నాయకులు నరసింహ, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# వసంత పంచమి సందర్భంగా ఘనంగా సరస్వతి పూజలు



**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి :** నేరేడ్మెట్ దీన్ దయాల్ నగర్ లో గల శ్రీ విజయ వినాయక స్వామి దేవాలయము లో శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో మూడు రోజులుగా జరుగుతున్న వసంత పంచమి పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సోమవారం ఆలయంలోశ్రీ మహా సరస్వతి అమ్మవారికి 108 లీటర్ల ఆవు పాలతో క్షీరాభిషేకం వివిధ ఫల రసాభిషేకము ,పుష్పార్చన కుంకుమార్చన వంటి పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మన సాంస్కృతి కార్యక్రమాల నిర్వహించారు

# ఆపరేషన్ స్మైల్-11 విజయవంతం

## 53 మంది బాలకార్మికులకు విముక్తి

## వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం (క్రైం ), నవభూమి ఫిబ్రవరి 3:** ఆపరేషన్ స్మైల్–11 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు . ఈ ఏడాది జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఖమ్మం కమిషనరేట్ పరిధి లో 53 మంది బాల బాలికలను గుర్తించి విముక్తి కలిగించినట్లు తెలిపారు

## వైభవంగా శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ





**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 03, (నవభూమి ప్రతినిధి) :** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు లోని సెవెన్ హిల్స్ కాలనీ లో గల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల వింశ:(20వ) వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, ఈఓ సత్యనారాయణ లు పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణం సందర్భంగా పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను అంద చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. వెంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండలని, స్వామి వారి కృపా ప్రజలందరి పై ఉంటుంది అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కెఆర్కె రాజు, పోతుల రాజేందర్, శ్రీ హరి, పద్మ, సాంబ శివ రెడ్డి, అప్పిరెడ్డి, కిరణ్ కుమార్, కడియాల శివ, సుజాత, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ మాతా యోగ అన్న పూర్ణేశ్వరి దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 03, (నవభూమి ప్రతినిధి) :** గాజుల రామారం ఉషా ముల్లపూడి రోడ్ మహదేవపురం నందు వెలసిన శ్రీ%అ%మాతా యోగ అన్న పూర్ణేశ్వరి దేవాలయ 25 వ వార్షికోత్సవం వడ్డేపల్లి రాజేశ్వరరావు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై మాతా అన్న పూర్ణేశ్వరి దేవి దివ్య దర్శనం చేసుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మన్యాశ్రీ జగన్ గురూజీ వేదా ఆశీర్వచ నములు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు





# బడ్జెట్ కేటాయింపులో తెలంగాణపై వివక్ష

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి









**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి3 :( నవభూమి ప్రతినిధి)** బడ్జెట్ లో తెలంగాణ పై వివక్ష చూపి నిధుల కేటాయింపు లో అన్యాయం చేసినందుకు నిరసనగా టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకుకుత్బుల్లాపూర్నియోజకవర్గం,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం తాను మాట్లాడుతు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణపై ఉన్న వివక్ష స్పష్టంగా కనిపిస్తుందని ఆయన విమర్శించారు. తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించక నిర్లక్ష్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ వల్ల సామాన్యులకు లబ్ధి చేకూర పోగా రాష్ట్రం అడిగిన నిధులకే ఎలాంటి కేటాయింపులు జరగలేదని మండిపడ్డారు రాష్ట్రం నుంచి గెలిచిన 8 మంది బిజెపి ఎంపీలు ఉన్నప్పటికీ తెలంగాణ కేంద్రం నుంచి తెచ్చింది ఏమీ లేదని ఆరోపించారు. ఈ కార్యాక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మీ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సదానందం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ యువజన నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, జీహెచ్ఎంసీ 8 డివిజన్ల అధ్యక్షులు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శిగా షేక్ రఫియా బేగం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు కడియాల ఇందిరా, మరియు నియోజకవర్గ సీనియర్ నాయకులు, సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై ఫిర్యాదు: ఆకుల సతీష్

■ **దుండిగల్,కొంపల్లి మున్సిపల్ కమిషనర్లపై చర్య తీసుకోవాలి**



**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి3 : ( నవభూమి ప్రతినిధి)** సుభాష్ నగర్ పైప్ లైన్ రోడ్ లో స్టీల్ బ్రిడ్జి కోసం 56 కోట్లు2022లో మంజూరైన, టెండర్ పిలిచి పనులు ప్రారంభించాలని గత రెండు సంవత్సరాలుగా నిధులు మంజూరైన పనులు చేపట్టకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని జిహెచ్ఎంసిహెడ్ ఆఫీస్లో ప్రజావాణిలో ఫిర్యాదు చేయడమే కాకుండా, మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణి కార్యాలయం నందు భోరంపేట గ్రామం, సింహపురి కాలనీలో పార్క్ స్థలాన్నిమున్సిపాలిటీ కి రిజిస్ట్రేషన్ చేసి /వెంచర్ వేసిన వారే కబ్జా చేసుకుని, తప్పుడు పత్రాలు సృష్టించుకుని అమ్మకం/ రిజిస్ట్రేషన్ పై ఫిర్యాదు చేయడమే కాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని పార్క్ కాపాడాలని దుండిగల్ %డ%కొంపల్లికి నూతనంగా వచ్చిన మున్సిపల్ కమిషనర్లు నిబంధనలకు విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డిని నిబంధనలకు విరుద్ధంగా వారి ఇంటికి వెళ్లి కలవడంపై చర్యలు తీసుకోవాలని మరియు కమిషనర్ వంటి స్థాయి అధికారులు తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 ప్రకారం పని చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి మురళి అరుణ్ రావు, పాండు, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు

# మిత్రురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తోటి విద్యార్థులు





**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 3 (నవభూమి ప్రతినిధి):** ఊహించని రీతిలో అకాల మరణం చెందిన తమ చిరకాల స్నేహితురాలు కుటుంబాలకి అండగా మేమున్నామంటూ ముందుకు వచ్చి చిన్ననాటి స్నేహితులు ఆర్థిక చేయూతనిచ్చారు. మాల్ గ్రామానికి చెందిన జంగమ్మ, సునీతల కుటుంబాలకు సరైన సమయంలో సహాయం అందించిన తోటి విద్యార్థి మిత్రులు ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ తమ తోటి స్నేహితురాలి భర్త మరణించడం వల్ల కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి ఇబ్బందులు పడ్డ విషయాన్ని తెలుసుకున్నారు. దీంతో మాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008 –2009 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆపదలో ఉండే తమ స్నేహితురాలిని ఎలాగైనా సహాయ పడాలని ఉద్దేశంతో తల కొంత వేసుకొని ఒక్కొకరికి రూ. ఇరవై వేల రూపాయల చొప్పున ఇద్దరికీ కలిపి మొత్తం రూ. 40 వేల సోమవారం కుటుంబ సభ్యులకు అందజేసినట్లు చెప్పారు. తమ మిత్రురాలి కుటుంబానికి ఎల్లవేళలా తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008–2009 బ్యాచ్ విద్యార్థులు, బాధితుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులో తీరని అన్యాయం

- డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి
- జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ శ్రేణులు నిరసన







**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 3 (నవభూమి ప్రతినిధి):** బడ్జెట్ కేటాయింపులో రాష్ట్రానికి కేంద్రం తీరని అన్యాయం చేసిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర అర్బన్ ఫినాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి విమర్శించారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొంగర కలాన్ లోని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, రోడ్లు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డిలతో కలిసి మాట్లాడుతూ బడ్జెట్ నిధుల కేటాయింపులో రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వివక్ష చూపిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా విస్మరించిందని ప్రధాన ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేదని అన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఇంతమంది ఎంపీలు ఉండికూడా రాష్ట్రానికి ఏమి సాధించలేకపోయారని దుయ్యబట్టారు. రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం చెబుతున్న వివక్షతపై మనమంతా కలిసి పోరాడాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్, సీనియర్ నాయకులు ఈసి శేఖర్ గౌడ్, దేప భాస్కర్ రెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, పారిజాత నర్సింహా రెడ్డి, రామ్మోహన్ గౌడ్, కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తహసీల్దార్ కార్యాలయానికి తాళం వేసిన కాంట్రాక్టర్

- అతిథి గృహం నిర్మించినా బిల్లు చెల్లించలేదని నిరసన
- రెవెన్యూ అధికారుల ఫిర్యాదుతో కాంట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- గతంలోనూ బిల్లులు చెల్లించాలని ఆత్మహత్యాయత్నం





**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 3 (నవభూమి ప్రతినిధి):** తాను చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించడం లేదని ఓ కాంట్రాక్టర్ తహసిల్దార్ కార్యాలయానికి తాళం వేసి నిరసన వ్యక్తం చేశాడు. ఈ సంఘటన ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో నూతన తహసీల్దార్ కార్యాలయం నిర్మాణం చేసి నాలుగు సంవత్సరాలు గడిచిన బిల్లు రాలేదంటూ ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన గండికోట దానయ్య అనే కాంట్రాక్టర్ కార్యాలయం గేట్ కు తాళం వేసి నిరసన తెలిపారు. కాంట్రాక్టర్ గేటుకు తాళం వేయడంతో రెవెన్యూ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని కాంట్రాక్టర్ దానయ్యతో మాట్లాడి తాళం తీయించి పోలీస్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాగా పురాతన కాలంనాటి తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో నాలుగు సంవత్సరాల క్రితం రూ.50 లక్షలతో జిల్లా పరిషత్ అతిథి గృహాన్ని నిర్మించాలని.. అధికారులు తనను నిర్మాణం చేపట్టాలని కోరినట్లు చెప్పారు. దీనికి అప్పట్లో నిధులు విడుదల చేస్తామని త్వరగా నిర్మాణం పూర్తిచేయాలని అధికారులు చెప్పడంతో అప్పులు చేసి పూర్తి చేసినట్లు సదరు కాంట్రాక్టర్ తెలిపారు. ఆ తర్వాత పలుమార్లు అధికారులను బిల్లు చెల్లించాలని అడిగిన చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి గృహం నిర్మాణం చేపట్టానని అధికారులు బిల్లు ఇవ్వకపోవడంతో అప్పులు ఇచ్చినవారు ఇంటి దగ్గరికి వచ్చి తమ ఇంటికి తాళం వేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు తాళలేక గతంలో ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించడంతో తన కుటుంబ సభ్యులు కాపాడారన్నారు. అప్పుల బాధ తీర్చలేక తనకున్న భూమిని, ప్లాటుని అమ్మి అప్పులు కట్టినా ఇంకా అవి పూర్తి అవ్వలేదని చెప్పారు. లక్షల రూపాయల కాంట్రాక్ట్ నిర్మాణాలతో దర్జాగా బ్రతికిన తాను ప్రస్తుతం రోజువారి కూలీగా పని చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు బిల్లులు చెల్లించి ఆదుకోవాలని కోరారు. తహసీల్దార్ కార్యాలయానికి తాళం వేయడంతో సదరు కాంట్రాక్టర్ పై పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం

# గుడ్ మార్నింగ్ స్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 03 (నవభూమి):** భీమారం మండల కేంద్రంలోని గుడ్ మార్నింగ్ స్కూలు నిర్వాహకులు వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. వేద పండితుల చేత సరస్వతి దేవి విగ్రహానికి అభిషేకము, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రోచ్ఛారణల మధ్య సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం చేసుకుంటే అమ్మవారి ఆశీస్సులతో పిల్లలు విద్యారంగంలో రాణిస్తారని వేద పండితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



## వసంత పంచమి పూజలో పాల్గొన్న బిజెపి నాయకులు



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి3 :( నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్ లో వసంత పంచమి సందర్భంగా శ్రీ శ్రీ సరస్వతి పూజల కార్యక్రమం లో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి,కాలనీ వాసులు నిర్వహించిన క్రీడా పోటీలలో విజయం సాధించిన చిన్నారులకు బహుమతులు అందజేసి తదుపరి శ్రీ నిలయ ఎంక్లేవ్‌లో లిశ్రీ శ్రీ సరస్వతి పూజ కార్యక్రమం లో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో కాలనీల అధ్యక్షులు సుమెర్ సింగ్లక్ష్మణ్ రావు,మాధవ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,రాజు,గోవింద్ రెడ్డి,నార్లకంటి ప్రతాప్,నల్లనాగుల కృష్ణ, పెద్దింటి సాయిలు, సంజీవ్ రెడ్డి, శ్రీ దేవి,ప్రసాద్ శర్మ, ఎశ్వంత్, పాపయ్య, కూన మహేష్ గౌడ్, శివ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు

## వసంత పంచమి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం








**నవభూమి కుత్బుల్లాపూర్-** శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్లో ఏర్పాటు చేసినటువంటి మెడికల్ క్యాంప్ వసంత పంచమి కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి జగద్గిరిగుట్ట సీఐ కె నరసింహ తదితరులు,

## వసంత పంచమి కార్యక్రమం



**నవభూమి కుత్బుల్లాపూర్-** శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్లో ఏర్పాటు చేసినటువంటి మెడికల్ క్యాంప్, వసంత పంచమి కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి , జగద్గిరిగుట్ట సీఐ కె నరసింహ

## లండన్ కిడ్స్ ప్లే స్కూల్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్- ఫ్రిబ్రవరి3 :(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం చెన్నకేశవరెడ్డి నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లండన్ కిడ్స్ ప్లే స్కూల్ ను ప్రారంభించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.పిల్లల భవిష్యత్తు నాలుగు గోడల తరగతి గదిలో భద్రపరిచి ఉంటుందన్నారు.. విద్య ద్వారానే బంగారి భవిష్యత్తుకు బాటలు పడతాయన్నారు..ఈ కార్యక్రమంలో స్కూల్ సీఈఓ నరేష్ చావా, ప్రిన్సిపాల్ రోజా, ఉపాధ్యాయులు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు

## వసంత పంచమిలో పాల్గొన్న: కాంగ్రెస్ నాయకులు పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ - ఫ్రిబవరి3 :(నవభూమి ప్రతినిధి)** వసంత పంచమి రోజున చిన్నారుల అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న ఎస్.పి.ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ , టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి పాల్గొన్నారు.శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ లో వసంత పంచమి సందర్భంగా అక్షర అభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఉపయోగించుకున్న తల్లిదండ్రులకి ధన్యవాదాలు తెలియజేశామ్. ఈ కార్యక్రమంలో ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ వైస్ చైర్మన్ సొంటి రెడ్డి చైతన్య ,ప్రిన్సిపల్ గ్లోరీ వైస్ ప్రిన్సిపల్ ఆకాష్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండి చేయి

- రాష్ట్రాల హక్కులను లాక్కునే చర్యలు బడ్జెట్లో పెట్టిన బిజెపి
- కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ కోసం బాటలు వేస్తున్న బిజెపి
- ఆరెస్సెస్ వ్యూహ్యాలు విద్యలో అమలుకు చర్యలు
- బడ్జెట్లో నిధుల కోతకు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం




**మేడ్చల్ - ఫ్రిబవరి3 : ( నవభూమి ప్రతినిధి)** ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ....కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో దేశ, రాష్ట్ర,జిల్లా విద్యారంగానికి మోదీ ప్రభుత్వం మొండి చేయి చూపింది. విద్యను మరింత కార్పోరేట్, ప్రైవేటు రంగానికి ధారదత్తం చేయడానికి బడ్జెట్లో చర్యలు తీసుకుంది. లో 0.5% విద్యా రంగానికి ప్రతిపాదించిన బడ్జెట్ కంటే బడ్జెట్లో 2% తక్కువ కేటాయింపులతో, ప్రభుత్వం ఇచ్చిన "100 శాతం మంచి నాణ్యమైన పాఠశాల విద్య" మరియు "సమ్మిళిత వృద్ధి" అనే దాని వాగ్దానం విఫలమైంది. పి.ఎం.-పోషన్ పథకం (మధ్యాహ్న భోజన పథకం కూడా అత్యంత తక్కువ నిధులు కేటాయించిన దానిలో ఉంది) గతం కంటే విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులో నామమాత్రంగా రూ. 0.2% పెరిగింది. 1,2467.39 కోట్ల నుండి రూ. 1,2500 కోట్లు మాత్రమే విద్యారంగానికి నిధులు పెరిగాయి. ఈ నిధులు యే మాత్రం విద్యా అభివృద్ధి కోసం సరిపోవు. జూన్ 2024 లో వచ్చిన పోషన్ ట్రాకర్ డేటా ప్రకారం, భారతదేశంలో 17 శాతం (2.7 కోట్ల మంది పిల్లలు) తక్కువ బరువుతో, 36 శాతం మంది మందగించి, 6 శాతం మంది ఎలాంటి అవకాశం అందకుండా వృధాగా ఉన్నారని వెల్లడించింది, ఈ లెక్కన ప్రస్తుతం కేటాయించిన కేటాయింపులు ఒక పిల్లవాడికి 5 పైసల మాత్రమే పెరిగాయి. సాక్ష్యం అంగన్‌వాడీ పథకానికి కూడా ఇదే విధమైన తగ్గింపులు బడ్జెట్లో ఉన్నాయి. - ఈరోజు విద్యార్థులలో భారతదేశం ఎదుర్కొంటున్న తీవ్రమైన పోషకాహార లోపం సమస్యల పట్ల నిర్లక్ష్యానికి ఈ కేటాయింపులు అద్దం పడుతున్నాయి, ఇప్పటికే పాఠశాల విద్యకు దేశంలో నిధుల కొరత తీవ్రంగా వేధిస్తుంది.ఈ నేపథ్యంలో, పాఠశాల విద్యకు రూ. 73,008 కోట్ల నుంచి రూ. 78,572 కోట్లకు నిధుల కేటాయింపు చేశారు. నిధులు 500 కోట్లు పెంచిన సవరించిన అంచనాలలో తగ్గించకుండా చర్యలు తీసుకోవాలిప్రైవేటు రంగంలో పరిశోధకులు కోసం ఈ బడ్జెట్లో కేటాయింపులు పెరిగాయి.2024లో సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో అభివృద్ధి కోసం 2024 బడ్జెట్‌లో ప్రకటించిన ప్రైవేట్ రంగ ఆధారిత పరిశోధన, అభివృద్ధి మరియు ఆవిష్కరణ చొరవ కోసం ప్రభుత్వం రూ. 20,000 కోట్లు కేటాయించింది, అదే సమయంలో ప్రభుత్వ పథకాలు రూ. 355 కోట్ల నుండి 7.89% పడిపోయాయి. కానీ రూ 327 కోట్లు ప్రైవేట్ సంస్థలకు మూలధనం ఇస్తూ వారి మార్కెట్ అవసరాలకు కేటాయింపులు ఉన్నాయి. ఈ రంగంలో సామాజిక రంగం సమస్యలు పై పరిశోధనలకు అవకాశం లేదు. ఇదొక ప్రమాదకర ధోరణి. సామాజిక రంగాన్ని విస్మరించి శాస్త్రీయ సాంకేతిక ఆవిష్కరణల పెరుగుతున్న ధోరణిని ఈ బడ్జెట్లో కనిపిస్తుంది.ఉన్నత విద్య కోసం 2025-26 బడ్జెట్ కేటాయింపులు నామమాత్రంగా రూ. 47619.77 కోట్ల నుండి రూ. 50077.95 కోట్లకు కేవలం 5% పెరుగుదలను చూపుతాయి, కానీ ఇది 5.22% ద్రవ్యోల్బణం రేటును లెక్కించినప్పుడు ఎటువంటి మార్పును చూపించదు. వాస్తవానికి, ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఉన్నత విద్య వాటా 1% కంటే తక్కువగా ఉంది.కానీ వ్యయాన్ని చూసినప్పుడు అంచనాలు మరింత మసకబారుతున్నాయి.బడ్జెట్‌లో 10 కోట్ల నుండి 50 కోట్లకు బడ్జెట్ కేటాయింపులు పెరిగాయి. కానీ పెరిగినవి( ఐకెఎస్) "ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్" పేరుతో జ్ఞాన వేద విద్య పేరుతో తెలియని వేద విజ్ఞాన ఆవిష్కరణ పేరుతో తీవ్రమైన విద్యా వ్యయాలను తగ్గించడాన్ని మనం చూస్తున్నాము. ఐకెఎస్ పేరుతో దీనికి అధిక నిధులు కేటాయింపులు చేశారు.ఇలా ఆరెస్సెస్ భావాజాలానికి అనుగుణంగా వేద విద్య పేరుతో తీసుకున్న ఈచర్యలు చాలా ఖచ్చితంగా ఒక సైద్ధాంతిక ఎత్తుగడ, నకిలీ సైన్స్ సంఘ్ సంస్కరణలు ,వక్రీకరించిన చరిత్ర యొక్క సంస్కృతీ సంస్కరణల వైపు. ప్రపంచ స్థాయి ఇన్‌స్టిట్యూషన్స్ స్కీమ్, "స్థూలమైన ప్రపంచ స్థాయి విద్యా పరిశోధన సౌకర్యాలను" ప్రోత్సహించే లక్ష్యంతో రూ. 1800 కోట్లు నుండి రూ. 475.12 కోట్లు ఉన్నత విద్యలో చేరిన 43 మిలియన్లకు పైగా విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టి ఒక దేశాన్ని వక్రీకరించిన పురాతన కాలం నాటి దృక్పథంలో రూపొందించాలనే ప్రభుత్వ లక్ష్యం స్పష్టంగా లేదన్నారు ఈ విషయంలో అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా ఉండటం అసాధ్యమయ్యే స్థాయిలో భారతదేశం ఇప్పటివరకు సాధించిన విద్యావేత్తల పరిశోధనలలో పురోగతిని బలహీన పరచడానికి ప్రయత్నిస్తుంది. ఐఐటీలకు అదనపు మౌలిక సదుపాయాల కల్పన హామీ మూలధన వ్యయంలో 7% కోత విధించినది. ఇది బూటకానికి పరాకాష్ట. 2024-25లో 11.06 కోట్లు నుండి 10.27 కోట్లు వరకు. 2025-26లో. కేవలం ఐఐటీలు, ఐఐఎంలు మాత్రమే కాకుండా అన్ని ఇతర కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు నాసిరకంగా ఉన్న నేపథ్యంలో వాటి అభివృద్ధి కోసం చర్యలు ఆర్థిక మంత్రి ప్రసంగంలో ఎలాంటి ప్రస్తావన కనిపించలేదు. 2023-24తో పోలిస్తే కి నిధుల కేటాయింపు 47% తక్కువగా ఉన్నందున, సెంట్రల్ యూనివర్శిటీలకు వచ్చే మొత్తం గ్రాంట్లలో 3% కంటే ఎక్కువ లోన్‌ల అసలు మరియు వడ్డీ కింద చెల్లించబడుతుంది. ఐఐటీలు, ఐఐఎస్ఈఆర్‌లు ఐఐఎంలకు గ్రాంట్ల విషయంలో కూడా ఈ పరిస్థితి భిన్నంగా లేదు. సెంట్రల్ యూనివర్శిటీలకు 2024-25లో 372 కోట్ల నుండి 2025-26లో 462 కోట్లకు పెరిగిన లోన్‌ల వాటా ప్రభుత్వ నిధులతో కూడిన విశ్వవిద్యాలయాలలోకి ప్రైవేట్ మూలధనం యొక్క పెరుగుతున్న ప్రవాహాన్ని గుర్తించింది, ఈ సంస్థల స్వయంప్రతిపత్తికి రాజీ పడే ప్రమాదం ఉంది. దేశంలో ఉన్నతవిద్యను అభివృద్ధి చేయకపోవడంతో విద్యార్థులు అమెరికా, ఆస్ట్రేలియా, జార్జియా, చైనా, యు.కె. లాంటి దేశాలు వలసలు పోతున్నారు. దీని గురించి కనీస ప్రస్థావన బడ్జెట్లో లేదు. దేశంలో ఎన్.ఈ.పి. అమలు చేయాలంటే (4,82,100 కోట్లు) నిధులు అవసరం అని అంచనా వేసిన బిజెపి ఈరకమైన నిధులు ఇవ్వలేదు. విద్యావేత్తలు, మేథావులు గత అనేక సంవత్సరాలు నుండి కోరుతున్నట్లు జి.డి.పి.లో 6% నిధులు కేటాయింపు కూడా లేదు.ఎన్ ఇ.పి.తో, ప్రభుత్వం విద్యను సరుకుగా మార్చడానికి తన చర్యలతో వేగవంతం చేస్తోంది, ఇది సమాజంలోని సంపన్న వర్గాలకు మరింత అందుబాటులో ఉండేలా చేస్తుంది, అదే సమయంలో అట్టడుగు నేపథ్యాల నుండి విద్యార్థులకు నిధులు సమకూర్చే విద్య నుండి మినహాయించే వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఇచ్చిన హామీలైన జిల్లాకో నవోదయ విద్యాలయం, సైనిక పాఠశాలలు, ఏకలవ్య పాఠశాల, ములుగు ట్రైబల్ యూనివర్శిటికి నిధులు కేటాయింపు లాంటి వాటికి చోటులేదు.రాష్ట్రాల హక్కులు లాక్కుని తన విద్య కేంద్రీకరణ కోసం, కార్పోరేటీకరణ కోసం పూనుకుంటుంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్యామ్ రావు, మనీష్, నిఖిల్, మహేష్, ప్రశాంత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే పరేడ్ ఆగంతుక 2025 అధికారులు క్యాడెట్స్‌ను సత్కరించారు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రిపబ్లిక్ డే పరేడ్ ఆగంతుక 2025 అధికారులు క్యాడెట్స్‌ను సత్కరించారు, ఇటీవల రాజ్ భవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో న్యూ ఢిల్లీ లో తెలంగాణకు ప్రాతినిధ్యం వహించారు. యువ మనస్సులను రూపొందించడంలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సిసి) పాత్రను అభినందిస్తూ, గవర్నర్ యువతలో క్రమశిక్షణ, నాయకత్వం మరియు సామాజిక బాధ్యత యొక్క భావాన్ని కలిగించడంలో తన సహకారాన్ని ప్రశంసించారు. ఎన్‌సిసి శిక్షణా శిబిరాలు మనస్సాక్షి బాధ్యతాయుతమైన పౌరులుగా మారడానికి అవసరమైన లక్షణాలతో క్యాడెట్లను సన్నద్ధం చేస్తాయని ఆయన నొక్కి చెప్పారు. క్యాడెట్లను ఉద్దేశించి, గవర్నర్ నాయకత్వం, ధైర్యం, ఆత్మవిశ్వాసం క్రమశిక్షణను పెంపొందించడంలో ఎన్‌సిసి యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఎన్‌సిసిలో ఎక్కువ మంది విద్యార్థుల భాగస్వామ్యాన్ని చురుకుగా ప్రోత్సహించాలని విద్యా సంస్థలను ఆయన కోరారు. వేడుకలో, గవర్నర్ సీనియర్ ఎన్‌సిసి అధికారులు మరియు నిరంతర సభ్యులను కూడా సత్కరించారు, మెమెంటోలు వారి విజయాలకు గుర్తింపుగా ఉన్నారు.ఈ కార్యక్రమానికి శ్రీ వి.ఎం. రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఎన్‌సిసి టిఎస్ ఎపిబీ శ్రీమతి. స్మితా సభర్వాల్, ఐఎఎస్, ప్రిన్సిపల్ సెక్రటరీ, యూత్ అడ్వాన్స్‌మెంట్, టూరిజం కల్చర్‌బీ డాక్టర్ (శ్రీమతి) యోగిటా రానా, ఐఎఎస్, కార్యదర్శి, విద్యా విభాగంబీ ఎన్‌సిసి నుండి సీనియర్ అధికారులుబీ శ్రీమతి. జిపల్లవి డిప్యూటీ సెక్రటరీ గవర్నర్, రాజ్ భవన్ నుండి ఇతర అధికారులు

## రికగ్నిషన్ స్కూల్ అసోసియేషన్ స్పోర్ట్స్ మీట్






**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి3 :(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్ పరిధి కృష్ణ నగర్ లో కుత్బుల్లాపూర్ మండల్ రికగ్నుయిజ్స్కూల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించించిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో ఎంఇఓజెమిని కుమారి, చైర్మన్ శివయ్య,వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,నర్సి రెడ్డి,ప్రెసిడెంట్ మహేష్ కుమార్,జనరల్ సెక్రటరీ రవి కుమార్, ట్రెసరర్ గోవర్ధన్ రెడ్డి, నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ,పెద్దింటి సాయిలు,శివ,హేమంత్,తదితరులు పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మి వెంకటేశ్వరా స్వామి వారి 54వ బ్రహ్మోత్సవం కల్యాణ మహోత్సవం

### పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్– ఫిబ్రవరి3 :(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 126 డివిజన్ జగత్గిరిగుట్ట లోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వరా స్వామి ఆలయంలో నిర్వహించిన 54 వ బ్రహ్మోత్సవం కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసినియోజకవర్గప్రజలుఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లపుడు ఉండాలని స్వామిని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నరేందర్ రెడ్డి, బుచ్చి రెడ్డి, శ్రీనివాస్ చారి, రవీందర్ రెడ్డి, రాజు, వెనుగౌడ్, సునీత, డివిజన్ అధ్యక్షులు గణేష్,130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, యువజన సీనియర్ నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి, ఆర్ .కె, అఖిల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## దుండిగల్ మున్సిపల్ వెంకటేష్ నాయక్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు ఎల్ నర్సింహ గౌడ్

**కుత్బుల్లాపూర్–నవభూమి:** దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ నాయక్ ను మరియాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు ఎల్ నర్సింహగౌడ్, లింగంగౌడ్ తదితరులు కలిశారు



## అమ్మస్ డైరీ పార్లర్లను ప్రారంభించిన - కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి




**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి3 :(నవభూమి ప్రతినిధి)** తులసీ రెడ్డి కేటీఆర్ కాలనీ ఫణీ బొప్పన, వేమూరి వంశీ ల ఆహ్వానం మేరకు నిజాంపేట పెద్దలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాసరెడ్డి దివ్యకరచలనముల తో ఎస్ ఎస్ వి హైట్స్‌లో నూతనంగా ప్రారంభిన అమ్మస్ డైరీ పార్లర్లను అవుట్ సందర్భంగా యువకులు విద్యావంతులు అన్నిరంగాలలో ఉన్నతంగా ఎదగాలని వీరిరువురు కలిసి ప్రారంభించిన ప్రారంబించారు షాపు యజమానులు మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో 11డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏలూరి సత్య(నాని), పంగా శ్రీనివాసరావు,13 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గంగాధర్, రావూరి మౌళేశ్వరరావు కాలనీ సభ్యులు వేమూరినాగరాజు, కాకర్లధర్మతేజ, అల్లూరిరాజు, శుధీర్ వర్మ, పాకలపాటి శ్రీను,గోపికృష్ణ, రేణుబాబు, చైతన్య, మిత్రులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ మాతా యోగా అన్న పూర్ణేశ్వరి దేవి ఆలయ 25వ వార్షిక వేడుకలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేత శేరి సతీష్ రెడ్డి

**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 03, (నవభూమి ప్రతినిధి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ మహదేవ్ పురంలో గల శ్రీ మాతా యోగా అన్న పూర్ణేశ్వరి 25వ వార్షిక వేడుకలు జగన్ గురూజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు కూకట్ పల్లి నియోజకవర్గ సీనియర్ నాయకుడు దేశాల్ ఆధ్వర్యంలో తెలంగాణ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, బి సంజీవరావు, మేకల మైకల్, భీమ్ రావు, రేష్మ, తమ్మినేని ప్రవీణ్ కుమార్, కే బాబు, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.





## జగద్గిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మక్ అజయ్, కుత్బుల్లాపూర్ యువజన కాంగ్రెస్ నేతలు



**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి3:(నవభూమి ప్రతినిధి)–** జగద్గిరిగుట్ట లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవం మరియు 54వ కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మక్ అజయ్, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు దోర అరుణ్, సాయి టింకూ, రంగారెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు సోహైల్, చింతల్ డివిజన్ అధ్యక్షులు బాలు, సూరారం డివిజన్ ఉపాధ్యక్షులు కార్తీక్ రెడ్డి, సుభాష్ నగర్ ఉపాధ్యక్షులు శ్యామ్, బండి సాయి, కుశాల్, భాను గౌడ్, అష్రఫ్ , నాయకులు పాల్గొన్నారు. ఈ ఏడాది 54వ కళ్యాణ మహోత్సవం మరింత ఘనంగా నిర్వహించబడింది. స్వామి వారి కళ్యాణం భక్తులకు భక్తి, ఆనందం శాంతి ప్రసాదించడమే కాకుండా, సమాజానికి శుభప్రదమైన సందేశాలను అందిస్తుంది. ఈ సందర్భంగా, ఆలయ ప్రాంగణం అందంగా అలంకరించబడింది, అక్కడి ప్రతిష్టలతో పాటు, భక్తుల హృదయాలను కూడా అందంగా ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు ప్రాముఖ్యంగా పాల్గొని, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో సమాజానికి సేవ చేసే సంకల్పాన్ని వ్యక్తం చేశారు

## ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అమలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, నవభూమి ప్రతినిధి–** ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం సెప్టెంబర్ 12న నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి చైర్మన్ గా.. వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజా నర్సింహ కో చైర్మన్ గా మంత్రులు శ్రీ శ్రీధర్ బాబు, శ్రీ పొన్నం ప్రభాకర్, శ్రీమతి సీతక్క (అనసూయ) ఎంపీ శ్రీ మల్లు రవి ను సభ్యులుగా క్యాబినెట్ సబ్ కమిటీ నియమించడం జరిగింది. సుప్రీంకోర్టు తీర్పు మేరకు వర్గీకరణ ప్రక్రియను ముందుకు తీసుకుపోవడానికి పైన పేర్కొన్న సబ్ కమిటీ సిఫారసుల మేరకు ప్రభుత్వం హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ శమీమ్ అక్తర్ ని ఏక సభ్య జ్యూడిషియల్ కమిషన్ గా నియమించడం జరిగింది. కమిషన్ అన్ని విషయాలను కూలంకషంగా పరిశీలించిన అనంతరం రేపు సోమవారం నాడు ఫిబ్రవరి 3వ తేదీన ఏక సభ్య జ్యూడిషియల్ కమిషన్ తన నివేదికను సచివాలయంలోని నీటి పారుదల శాఖ మంత్రి ఛాంబర్ లో సబ్ కమిటీకి అందజేయనున్నది. ఏక సభ్య జ్యూడిషియల్ కమిషన్ నివేదిక ను సబ్ కమిటీ చైర్మన్ శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కమిటీ సమావేశమై చర్చించి రాష్ట్ర కేబినెట్ కు సిఫారసు చేయనుంది. తదుపరి 4వ తేదీన ఉదయం 10 గంటలకు జరిగే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ పై ఏక సభ్య జ్యూడిషియల్ కమిషన్ సబ్ కమిటీ సిఫారసులను క్యాబినెట్ లో ప్రవేశపెడుతుంది. తర్వాత అదే రోజు జరిగే శాసనసభ ప్రత్యేక సమావేశంలో వర్గీకరణ పై సబ్ కమిటీ చేసిన సిపసరసుపై లఘు చర్చ జరగనుంది. తదుపరి 3వ తేదీన సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఎస్సీ వర్గీకరణ పై ఏక సభ్య జ్యూడిషియల్ కమిషన్ ఇచ్చిన సిఫారసులపై సబ్ కమిటీ ఛైర్మన్ శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కో చైర్మన్ శ్రీ దామోదర్ రాజా నర్సింహ మరియు సభ్యులు మంత్రులు శ్రీ శ్రీధర్ బాబు, శ్రీ పొన్నం ప్రభాకర్, శ్రీమతి సీతక్క, ఎంపీ శ్రీ మల్లు రవి ప్రెస్ మీట్ సచివాలయంలో ఉంటుంది. దయచేసి తప్పకుండా హాజరై కవర్ చేయగలరని విజ్ఞప్తి